


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక




అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 19 జనవరి 2025

# కూడేరులో ఘనంగా నటసార్వభౌమ ఎన్టీఆర్ వర్ధంతి





- కూడేరు లో ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన తెదేపా నాయకులు
- తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ప్రజల సంక్షేమ సారథి ఎన్టీఆర్
- నటనకు భాష్యం,ప్రజల ఉంటా ఆత్మబంధువు



కూడేరు, జనవరి 18 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలో జాతీయ రహదారి తెలుగుదేశం పార్టీ జెండా కట్ట వద్ద ఆదివారం రోజు నందమూరి తారక రామారావు 30 వర్ధంతిని తెదేపా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. 30 వ వర్ధంతిర పురస్కరించుకుని విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల పరిణామాలు దృష్ట్యా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తోడుగా ఆత్మ బంధువుగా నిలచారు. పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమాన్ని అందించాలని తపనతో నాడు రాష్ట్రంలో సాగుతున్న నియంత పాలన కు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రజలకు అండగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహనీయుడు నందమూరి తారకరామారావు అలాగే సినీ రంగంలో (వెండితెరపై) అద్భుతమైన పౌరాణిక సన్నివేశాలతో ప్రదర్శించి విశ్వవిఖ్యాత నట సార్వభౌముగా ఆంధ్రుల ప్రజల గుండెల్లో ప్రముఖమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. నాడు ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పేద ప్రజల యొక్క సంక్షేమానికి నాంది పలికిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు అలాగే సినీ రంగంలో నటనకు భాష్యం తో పాటు, ఎన్నో రాజకీయ ఒడిదుడుకులు మధ్య నాడు అనతి కాలంలోనే రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వాన్ని స్థాపించి ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం అందించాలని అనే సంకల్పంతో నిరుపేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి దగ్గరయ్యారు. దేశ నలుమూలల తెలుగువాడి యొక్క వాణి , బాని వినిపించేలా చేసి నిరుపేద ప్రజలకు సైతం రాజకీయ అక్షర జ్ఞానాన్ని నేర్పి సమాజంలో అందరూ సమానమే అన్న భావనకు అర్థం పలికిన గొప్పగొప్ప నాయకుడు నందమూరి తారక రామారావుని వారన్నారు. అలాంటి గొప్ప నాయకుడిని ప్రజలు ఎప్పటికీ మరువలేరని 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగా ఒక లలితమ్మ , తెదేపా మండల కన్వీనర్ బోయ మురళి, జిల్లా ఉపాధ్యక్షుడు కే.బి. మర్రి స్వామి,మండల తెదేపా నాయకులు, అరవకూరు మాజీ సర్పంచ్ ప్రసాద్, జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, మాజీ సింగర్ విండో ప్రెసిడెంట్ కొత్తపల్లి బొమ్మయ్య, గొల్ల వెంకటేష్ యాదవ్, కూడేరు గ్రామ కమిటీ తెదేపా అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, ఎద్దుల సుధాకర్, బ్రాందీ షాప్ బోయ అక్కులప్ప, కూడేరు మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, గంటముక్కల రమేష్, పి.నారాయణపురం తెలుగుదేశం యూత్ లీడర్ మహేందర్ రెడ్డి, బోయ నారాయణస్వామి, అరవకూరు పుట్ట నరేష్,అంకె బీమా, జనసేన పార్టీ రాము, చోళ సముద్రం వడ్డే రాజు, కూడేరు మండల డీలర్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, కూడేరు డీలర్ ఎర్రి స్వామి, రామలింగ, ఇప్పేరు డీలర్ శివ, చోళసముద్రం డీలర్ రాజేష్, జయపురం డీలర్ నాగభూషణ, జయపురం సంగప్ప తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భౌతికంగా లేకపోయినా ప్రతి తెలుగువాడి గుండెల్లో బ్రతికే ఉన్నాడు



అనంతపురం, జనవరి 18 (అనంత ప్రభ)

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

నగరంలో పలు చోట్ల ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

అర్బన్ టిడిపి కార్యాలయం, జిల్లా తెలుగుదేశం, జడ్పీ కార్యాలయం, ఆర్ట్స్ కాలేజ్, ఎసిడిసి కార్యాలయాలు, ఆర్టీసీ బస్టాండ్ డిపో వద్ద వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు

ఆర్ట్ కళాశాల వద్ద వందలాది మందితో ఎన్టీఆర్ కు నివాళులు

ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా.. ఆయన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకుంటున్నారు

ఆయన తీసుకొచ్చిన ప్రతి పథకం దేశానికే స్ఫూర్తిగా నిలిచింది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించారు

2రూపాయల కిలో బియ్యం పథకం.. ప్రతి పేదవాని కడుపు నింపింది

పార్టీ పెట్టిన తొలి 9నెలల్లోనే సీఎం అయ్యారు

ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకెళు న్నారు

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే మంత్రి నారా లోకేష్ కోటి సభ్యత్వాలు చేశారు

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీ ఇంత బలంగా లేదు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు వినిపిస్తూనే ఉంటుంది.. ఎంపీ అంబికా

పేదవాడి ఆకలి నుంచి టీడీపీ పుట్టింది.. అది నేటికీ పేదవాడి పక్షాన ఉంటోంది

అందుకే ఎన్టీఆర్ ను నేటికీ దేవునిగా కొలుస్తున్నారు

తెలుగు వాడి ఖ్యాతిని దేశమంతా తెలియజేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్.. పూల నాగరాజు

సంక్షేమం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుంచి

140సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తున్న పార్టీ టీడీపీ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# శ్రీ శ్రీ మహా కాలభైరవ స్వామికి విశిష్ట పూజ నిర్వహణ


- గొటుకూరులో అతి పురాతన కాలంలో వెలసిన మహా శ్రీ కాలభైరవ స్వామి
- శ్రీ కాలభైరవ స్వామికి విశేష పూజలు నిర్వహించిన ఉత్తర కాశీ క్షేత్రపాలక అఘోర స్వాములు
- భక్తులతో కిటకిటలాడిన శ్రీ మహా కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణం




కూడేరు, జనవరి 18 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని గొటుకూరు గ్రామంలో 5 శతాబ్దాల క్రితం శివుని ప్రతిరూపంగా దక్షిణ భారతదేశంలోని ఒకటిగా ఐదు వందల సంవత్సరాల క్రితం వెలిసినటువంటి శ్రీ శ్రీ మహాకాలభైరవ స్వామి వారికి అమావాస్య ను పురస్కరించుకొని ఆదివారం రోజున సాయంకాలం 6:00 గంటలకు గొటుకూరు శ్రీ మహా కాలభైరవ స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలలో భాగంగా ఉత్తర కాశీ గంగతో అభిషేకాలు నిర్వహించిన పిదప శ్రీ కాలభైరవు స్వామికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం, జమ్మూపత్రి బిల్వార్చనతో, పెద్ద ఎత్తున అభిషేకాలు, హోమాలు నిర్వహించిన అనంతరం స్వామివారికి వివిధ పూజ పుష్పాలతో అలంకరించి కుష్మాండ, ఆకాశదీప, నైవేద్యం, మహామంగళ హారతి తదితర విశేష పూజ కార్యక్రమాలు నిర్వహణ అనంతరం పశ్చిమ బెంగాల్ నుండి శ్రీ శ్రీ తార పీట్ బీరాచారి అఘోరి సాదా బాబా మరియు కాశీ క్షేత్ర పాలకులైన స్వామీజీలను భక్తిశ్రద్ధలతో తప్పెట్లు మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించిన పిదప శ్రీ మహా కాలభైరవ స్వామి ఆలయ సన్నిధికి చేరుకొని విశిష్ట పూజలు మహా మంగళ హారతులు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమావాస్య సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి దర్శన నిమిత్తం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణం నందు పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.

# రాజకీయాల్లో విప్లవం తెచ్చిన మహానేత ఎన్టీఆర్‌కు యాడికిలో ఘన నివాళి





యాడికి, జనవరి 18 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సామాన్య ప్రజలకు రాజకీయ అవగాహన కల్పించి, రాజకీయాల్లో విలువలు, ప్రజాస్వామ్యానికి పునాది వేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా రెండు రూపాయల బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి ఎన్నో సంస్కరణలను అమలు చేసి ప్రజల మనసుల్లో నిలిచారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త గుండెల్లో నిలుపుకొని ప్రజల కోసం అంకితభావంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, మాజీ మండల కన్వీనర్లు గొర్తి రుద్రమ నాయుడు, మాదాల అనిల్, పరిమి చరణ్, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, వెలిగండ్ల ఆదినారాయణ, బడిగించుల రామాంజనేయులు, నరసింహచౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, పెయింటర్ విజయ్, నంద్యాల రంగస్వామి, మేస్త్రి చంద్ర, దాసరి తిరుమలేష్ (తిరు), హాజీ పీరా, పామిశెట్టి గోపి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రీ--సర్వే పూర్తయిన చోట పట్టాదారు పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండరాదు





హిందూపురం, జనవరి 18 (అనంత ప్రభ)

రీ--సర్వే పూర్తయిన చోట పట్టాదారు పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండరాదని... ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆదివారం పెనుగొండ డివిజన్ లోని పరిగి మరియు హిందూపురం తహసీల్దార్ కార్యాలయాలను జేసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పరిగి మండలం యర్రగుంట గ్రామం, హిందూపూర్ మండలం చలివెందుల గ్రామం లకు సంబంధించిన రీ--సర్వే పట్టాదారు పాస్ పుస్తకాల ధృవీకరణ పనులను డిజిటల్ సిగ్నేచర్ దశ వరకు జేసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలలో తీసుకుంటున్న చర్యలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం జేసి మాట్లాడుతూ... పట్టాదారు పాసు పుస్తకాలలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి పట్టాదారు యొక్క వ్యక్తిగత సమాచారం అంశాలను జాగ్రత్తగా ధృవీకరించాలని సూచించారు. పట్టాదారుల పేరు, కులం, లింగం, ఆధార్ నంబర్, చిరునామా వంటి వివరాలతో పాటు, భూమి విస్తీర్ణాన్ని పూర్తిగా పరిశీలించి ధృవీకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రీ--సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపరహితంగా ఉండాలని స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి, నిర్దేశిత గడువులోపే ధృవీకరణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. రీ--సర్వే ప్రక్రియ ద్వారా రైతులకు సరైన, ఖచ్చితమైన భూసంబంధిత హక్కులు అందేలా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని జేసి పేర్కొన్నారు

# మీడియా స్వేచ్ఛ పేరుతో అవమానం సహించం -- వీరశైవులపై అవహేళన వ్యాఖ్యలపై నిరసన




అనంతపురం, జనవరి 18 (అనంత ప్రభ)

అనంతపురం తెలుగుదేశం వీర శైవ కరోచవతీతీచపొరేషన్ డైరెక్టర్ శ్రీమతి. స్వప్న గారి పైన కొన్ని మీడియా ఛానల్ తప్పు పట్టడం దీని ఒక కులా సంఘం నాయకులు జిరించుకోలేకపోతు ప్రజలకు మరియు విజ్ఞత కలిగిన,

మేము ఉమ్మడి అనంతపురం జిల్లా వీరశైవ లింగాయతులము, శ్రీ జగద్గురు బసవేశ్వరుని అరుగుజాడ సంస్వమానవ సిద్ధాంతాన్ని అనుసరిస్తూ, శతాబ్దాలుగా శాంతియుతంగా, సామరస్యంగా జీవిస్తూ సమాజహితానికి నిరంతరం సేవ చేస్తూ వస్తున్నాము.

ఈ నేపథ్యంలో ఇటీవల ఒక న్యూస్ యజమాని తన మీడియా వేదిక ద్వారా మా కమ్యూనిటీకి చెందిన గౌరవనీయురాలు శ్రీమతి తుల్జాపూర్ స్వప్న గారిపై సరైన ఆధారాలు లేకుండా అవహేళనకరమైన వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయం.

ఈ వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమే కాకుండా, వీరశైవులు సామాజిక ఎదుగుదలను జీర్ణించుకోలేక, ఈర్ష్య, ద్వేషం కొంత మంది శక్తుల ప్రభావంతో చేయబడినవిగా మేము భావిస్తున్నాము. ముఖ్యంగా లివీరశైవ మహిళల గౌరవం, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఈ వ్యాఖ్యలు ఉండటం మా సమాజాన్ని తీవ్రంగా బాధించాయి

మీడియా స్వేచ్ఛ పేరుతో ఏ వ్యక్తి, ఏ మతం, ఏ వర్గం లేదా ఏ మహిళ గౌరవాన్ని అవమానించే హక్కు ఎవరికీ లేదని మేము స్పష్టంగా తెలియజేస్తున్నాము. ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను ఉమ్మడి అనంతపురం జిల్లా వీరశైవ సమాజం,అనంతపురం, వారు లింగాయతుల తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము.

ఇది సునీతమైన అంశం.

సంబంధిత అధికారులు, మీడియా పెద్దలు ఈ విషయాన్ని అత్యంత గంభీరంగా పరిగణలోకి తీసుకొని బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మేము వినయ పూర్వకంగా తెలియపరుచున్నాము.

ఇది అతిసున్నితమైన అంశము, విజ్ఞతతో, సద్భావంతో, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన, ప్రశాంతముగా ఆలోచించవలసిన విషయము అని విజ్ఞప్తి చేయుచున్నాము.అంటూ మీడియా వీర శైవ సమాజం అధ్యక్షులు యం. జి. రాజు పత్రిక ముంకంగా తెలిపారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం




యాడికి, జనవరి 18 (అనంత ప్రభ

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో నగరూరు గ్రామానికి చెందిన వేలూరు సదాశివ నాయుడు పదో వర్ధంతి సందర్భంగా మరియు రాయలచెరువు గ్రామానికి చెందిన ప్యారడైజ్ ఎడ్యుకేషనల్ ఫౌండర్ అయిన మిట్టకందాల సత్యబాబు ( విశ్రాంత ఉపాధ్యాయుడు ) 9వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివ నాయుడు మరియు సత్యబాబు బంధుమిత్రులు పాల్గొని వృద్ధులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణితో పాటు ఆశ్రమంలోని వృద్ధులు వేలూరు సదాశివ నాయుడు మరియు సత్యబాబు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.యకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నేరస్తులు, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్...




పుట్టపర్తి, జనవరి 18 (అనంత ప్రభ)

మహిళలు, బాలికలపై అత్యాచారాలు వేధింపులను పూర్తిస్థాయిలో కట్టడి చేసే దిశగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు కఠిన చర్యలు తీసుకుంటున్నారు

మహిళలపై నేరాలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించారు. పోలీసు స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తూ వారిలో మార్పు తీసుకురావాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

అందులో భాగంగా ఈరోజు ఆదివారం జిల్లా వ్యాప్తంగా నేరస్తులు , రౌడీషీటర్లకు అన్ని , సర్కిల్ ,పోలీస్ స్టేషన్లలో అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు.

జిల్లాలో మైనర్ బాలికలు, మహిళలు పై లైంగిక వేధింపులు, అత్యాచారాలు కిడ్నాప్ లు , హత్యలు , నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లాలో ఈ నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వీటిని అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే అమ్మాయిల వెంటపడి వేధించడం, వారికి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరస్తులు రౌడీ షీటర్లలో మార్పు రావాలని, లేదంటే
నిరంతరం అటువంటి నేరస్తుల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి, రౌడీ షీట్స్ ను ఓపెన్ చేయడంతో పాటు, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఇక నుంచి నేరస్తులు , రౌడీ షీటర్ల సత్ప్రవర్తనతో నడుచుకోవాలని ఎస్పీ గారు హెచ్చరించారు.

జిల్లావ్యాప్తంగా కౌన్సిలింగ్...
జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో, ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్ డివిజన్లోని అన్ని సర్కిల్ పోలీస్ , పోలీస్ స్టేషన్ల లలో , నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకనుండి నేరాలకు స్వస్తి పలకాలని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి వేడుకలు



ఆదోని, జనవరి 18 (అనంత ప్రభ)

తెదేపా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ చూడి ఉలిగయ్య గారి ఆధ్వర్యంలో
కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాలం మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ చూడి ఉలిగయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ నట స్వరాబోమా ,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలుగు యువత కౌతలం మండలం అధ్యక్షుడు సురేష్ నాయుడు, గారి ఆధ్వర్యంలో టిబి చైర్మెన్ టిప్పు సుల్తాన్ , సొసైటీ చైర్మెన్ అల్లూరి వెంకటపతి రాజు ,యువ నాయకులు సతీష్ నాయుడు గారు,కౌతలం మండలం అధ్యక్షుడు డానీలి రాజానంద, కార్యకర్తలు రామలింగ, బసవ రాజు, చంద్ర,గిరి,ముకన్నా, నందమూరి తారక రామారావు చిత్ర పటానీకి పూలమాలవేసి నివాళి అర్పించారు

## ఆత్మకూరులో ఘనంగా విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ ఎన్టీఆర్ వర్ధంతి



ఆత్మకూరు, జనవరి 18 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం రోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతిని తెదేపా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. 30 వ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల పరిణామాలు దృష్ట్యా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తోడుగా ఆత్మ బంధువుగా నిలచారు. పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమాన్ని అందించాలని తపనతో నాడు రాష్ట్రంలో సాగుతున్న నియంత పాలన కు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రజలకు అండగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహనీయుడు నందమూరి తారకరామారావు అలాగే సినీ రంగంలో (వెండితెరపై) అద్భుతమైన పౌరాణిక సన్నివేశాలతో ప్రదర్శించి విశ్వవిఖ్యాత నట సార్వభౌముగా ఆంధ్రుల ప్రజల గుండెల్లో ప్రముఖమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. నాడు ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పేద ప్రజల యొక్క సంక్షేమానికి నాంది పలికిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు అలాగే సినీ రంగంలో నటనకు భాష్యం తో పాటు, ఎన్నో రాజకీయ ఒడిదుడుకులు మధ్య నాడు అనతి కాలంలోనే రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వాన్ని స్థాపించి ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం అందించాలని అనే సంకల్పంతో నిరుపేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి దగ్గరయ్యారు. దేశ నలుమూలల తెలుగువాడి యొక్క వాణి , బాని వినిపించేలా చేసి నిరుపేద ప్రజలకు సైతం రాజకీయ అక్షర జ్ఞానాన్ని నేర్పి సమాజంలో అందరూ సమానమే అన్న భావనకు అర్థం పలికిన గొప్పగొప్ప నాయకుడు నందమూరి తారక రామారావుని వారన్నారు. అలాంటి గొప్ప నాయకుడిని ప్రజలు ఎప్పటికీ మరువలేరని 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి, సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల రాష్ట్ర బోర్డు చైర్మన్ వెంకటనారాయణ, నాయకులు మనోరంజన్, సుబ్బర హరి, మాజీ జడ్పిటిసి కుల్లాయప్ప, పలమాసి సూర్యనారాయణ, హనుమప్పచౌదరి,మంగళ ఆనంద్, లక్ష్మీ దేవమ్మ , వడ్డే సరళ, అంకే ఆనంద్, ఉమాపతి, ఎగ్గడి మల్లన్న, మోడిండ్ల ఆదెప్ప, ఏకాంత, రామకృష్ణ, అక్కులన్న, హనుమంతు,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై ఆ మహనీయుని వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.

## శింగనమల మండలం చిన్న జలాల్పురంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



శింగనమల, జనవరి 18 (అనంత ప్రభ)

సింగనమల మండలం చిన్న జలాల్పురం గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, యుగపురుషుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
గౌరవనీయులైన సింగనమల శాసనసభ్యురాలు శ్రీ బండారు శ్రావణి శ్రీఆదేశాల మేరకు, గ్రామంలో టీడీపీ నాయకులు బి. సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్, పూలకుంట పెద్దన్న, అట్టే ధనుంజయ, నాగేంద్ర, అక్కులప్ప, ఆదెప్ప, ఆదినారాయణ, నారాయణస్వామి, వెంకటనారాయణ, నరేష్, నరసింహులు, వెంకటరాముడు, చలపతి, లింగమయ్య, పెద్దన్న, ప్రసాద్, సురేష్, మనోజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నేతలు ఎన్టీఆర్ పేదల పక్షపాత పాలనను, సంక్షేమ కార్యక్రమాలను స్మరించుకొని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు


## శింగనమల లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



శింగనమల, జనవరి 18 (అనంత ప్రభ)

సింగనమల మండల కేంద్రంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు రామస్వామి దేవాలయం లో గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు పండ్లుపంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ అత్యాంబార్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి లాయర్ ఈశ్వర్ రెడ్డి అబ్దుల్ జిలాన్ సాబ్ గుర్రం లక్ష్మీనారాయణ ఆయికట్టు చైర్మన్ సత్యనారాయణ ఎం ఆదినారాయణ కాయల అనిల్ మాసుల చంద్రమోహన్ మాజీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ బ్యాళ్ల నాగేంద్ర పెరవలి సర్పంచ్ రాజు సి వెంకటేష్ కోయగూర పెద్దన్న దేగల కిరణ్ మదిరేపల్లి రమణ సింగనమల గ్రామం కమిటీ అధ్యక్షుడు వీరాంజనేయులు జడేజా శంకర్ బండి వెంకటనారాయణ చెన్నయ్య డీలర్ చిన్న లింగన్న సత్యనారాయణ శ్రీనివాస్ నాయక్ సుదర్శన్ నాయక్ ఏరి స్వామి మాజీ ఎంపీటీసీ వెంకట్ రాముడు నిధనవడా పెద్దన్న దాల్ వీర్ నారాయణ మదిరేపల్లి మోహన్ ఎస్సీ సెల్ ఎర్రి స్వామి ముంతా వెంకటేష్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు

## పార్శిల్ సర్వీస్ కార్యాలయాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు




అనంతపురం, జనవరి 18 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఆదేశాల మేరకు... గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టే దిశగా అనంతపురం త్రీటౌన్ సి.ఐ శ్రీ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కేంద్రంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం త్రీటౌన్ పరిధిలోని వివిధ పార్శిల్ సర్వీస్ కార్యాలయాలు మరియు ఆర్టీసీ బస్టాండులలో స్నిఫర్ డాగ్ సహకారంతో విస్తృత తనిఖీలు కొనసాగాయి. పార్శిళ్ల ద్వారా గంజాయి లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాలు రవాణా అవుతున్నాయా అనే కోణంలో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు.
ఈ తనిఖీల ప్రధాన లక్ష్యం గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ వినియోగం, రవాణాను అరికట్టి ప్రజల భద్రతను కాపాడడమేనని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రత మరియు గంజాయి కట్టడి దృష్ట్యా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. అనుమానాస్పద పార్శిళ్లపై అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే ప్రజలు ఎవరైనా మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు

## శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అమావాస్య రోజు ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, జనవరి 18 (అనంత ప్రభ )

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం సంధర్భంగా స్వామి పాలాభిషేకం, పంచామృత అభిషేకం అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించడమైనది. ఈ అభిషేకాలు మరియు హెూమము నందు భక్తులు పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి.బాబు, ఆలయ ట్రస్ట్ చైర్మన్, వేణుగోపాల్ రెడ్డి, ఆలయ పాలకమండలి కమిటీ సభ్యులు తెలిపారు.

## గొల్లపల్లి వద్ద పీఏబిఆర్ కుడి కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే



రాప్తాడు, జనవరి 18 (అనంత ప్రభ)

పీఏబిఆర్ కుడికాలువకు నీటి సామర్థ్యాన్ని పెంచాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆదివారం సాయంత్రం ఆమె బెంగళూరు జాతీయ రహదారి పై ఉన్న గొల్లపల్లి వద్ద పీఏబిఆర్ కుడికాలువను పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులు, రైతులతో కలసి కాలువను పరిశీలించారు. నీటి వేగం, సామర్థ్యం చాలా తక్కువగా ఉండటంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఆమె అధికారులను అడిగి ఆరాతీశారు. నీరు అంత తక్కువ సామర్థ్యంతో వస్తే.. చివరి చెరువుకు నీరు ఎప్పుడు చేరుతుందని.. అన్ని చెర–ువులకు నీరు అందేందుకు ఎంత సమయం పడుతుందని ప్రశ్నించారు. ఈ నెల 13వ తేదికి చివరి చెరువుకు నీరు చేరాల్సి ఉండేదన్నారు. నీటి విడుదల ఆలస్యమైందని.. అందునా 25వ కిలోమీటర్ వద్ద నుంచి నీటి వేగం సంతృప్తికరంగా లేదన్నారు. కేవలం మూడు అడుగుల లోపు మాత్రమే నీరు వస్తే.. చివరి చెరువుకు నీరు ఎప్పుడు చేరుతుందన్నారు. నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా చూడాలన్నారు. ఈ సారి రాప్తాడు, ధర్మవరం ప్రాంతంలోని అన్ని చెరువులకు నీరు అందేలా చూస్తామని ఆమె చెప్పారు..


## నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నివాళి. కమ్మూరు నాగరాజు



అనంతపురం, జనవరి 18 (అనంత ప్రభ)

అనంతపురం నగరం లో తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక, పేద ప్రజల గుండెచప్పుడు అయిన స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి ముప్పై వ వ వర్ధంతి సందర్భంగా అర్బన్ పార్టీ కార్యాలయములో, జిల్లా పార్టీ కార్యాలయంలో, ఆర్ట్స్ కళాశాల, జిల్లా పరిషత్ ఆఫీసు వద్ద వున్ననందమూరి తారక రామారావు విగ్రహాలకు అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు గారు,అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ గారు,అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి గారు మరియు ఇతర నాయకుల తో కలిసి ఘన నివాళులు అర్పించిన నాయకులు కమ్మూరు నాగరాజు..

## సాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ల తో పరిశీలన



పుట్టపర్తి, జనవరి 18 (అనంత ప్రభ)

జిల్లావ్యాప్తంగా పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించింది.
అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఆదివారం డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది.
పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై , స్థానిక పోలీసు సిబ్బంది, మరియు సాంకేతిక బృందాల సభ్యులు పాల్గొన్నారు.





